నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 05 | శనివారం, 06 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# భూముల రేట్లు.. బూమ్ బూమ్!

## ఆదాయ పెంపునకు విలువ పెంచిన ప్రభుత్వం

తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోలు, అమ్మకాలపై ప్రభావం చూపే కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన కొత్త మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఇకపై రాష్ట్రంలోని 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే అన్ని రిజిస్ట్రేషన్లు కొత్త విలువల ఆధారంగానే నిర్వహించనున్నారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల మార్కెట్ విలువలను 50 నుంచి 100 శాతం వరకు పెంచింది. ప్లాట్ల విలువల్లో కూడా భారీ మార్పులు చేసింది. అపార్ట్‌మెంట్లకు మాత్రం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెంపు ఇచ్చింది. బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ మార్కెట్ విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎకరాకు కనిష్ఠ మార్కెట్ విలువ గతంలో రూ.1.75 లక్షలు ఉండగా, ఇప్పుడు రూ.2.75 లక్షలకు పెరిగింది. గరిష్ఠ మార్కెట్ విలువ మాత్రం హైదరాబాద్ బేగంపేట ప్రాంతంలో ఎకరాకు రూ.35.29 కోట్లుగానే కొనసాగుతోంది. ఓఆర్ఆర్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో భారీ పెంపులు చోటుచేసుకున్నాయి.

### నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా పెంచిన ధరలు అమలు

- వ్యవసాయ భూమి విలువ 50 నుంచి 100శాతం పెంపు
- బేగంపేటలో ఎకరం ₹35.29 కోట్లు
- కోకాపేటలో గజం ₹47,600
- కొంగరకలాన్, రాయదుర్గం, హఫీజ్‌పేట్, నాగోల్‌లో పైపైకి
- అపార్ట్ మెంట్లకు కూడా వాయింపు..
- మోకిల, కొంపల్లి, బాలానగర్, పటాన్‌చెరులో చ. అడుగు ₹3వేలు

2

# మక్తల్ ఎత్తిపోతలతో లక్ష ఎకరాలకు సాగునీరు



**మహబూబ్‌నగర్ :వాస్తవ తెలంగాణ** సాంకేతిక సమస్యలు ఎన్ని ఎదురైనా మక్తల్–నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భీమా, కృష్ణా నదులపై మొదలు పెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా పాలమూరు జిల్లాను వ్యవసాయంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని తెలిపారు. నారాయణపేట జిల్లాలోని మక్తల్–నారాయణపేట ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ మండలం కాట్రేవుపల్లి సమీపంలో జరుగుతున్న ఫేజ్ –1 పంపుహౌజ్ పనులను సీఎం గురువారం పరిశీలించారు. మక్తల్‌కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసు రాజుకు జిల్లా కలెక్టర్ సిహెచ్.ప్రియాంక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫొటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనుల పురోగతికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్ ద్వారా ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఆ తర్వాత సీఎం, మంత్రులు కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో మక్తల్ –నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ –1 పనులను పరిశీలించారు. పంప్‌హౌజ్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అక్కడి నుంచి ఎంఎన్‌కేఎల్ఐఎస్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మక్తల్ –నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. అనంతరం కోయిల్‌సాగర్, ప్రియదర్శిణీ జూరాల ప్రాజెక్టు, కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ఏరియల్ ద్వారా పరిశీలించారు. తర్వాత గుడెందొడ్డి రిజర్వాయర్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి హెలిక్యాప్టర్ ద్వారా కొల్లాపూర్ మండలం సోమశిల చేరుకున్నారు. మంత్రులతో కలిసి అధికారులు, కలెక్టర్లతో సమీక్షించారు. ప్రాజెక్టు పనుల్లో వస్తున్న అడ్డంకులను ఎలా అధిగమించాలో సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్, చీఫ్ ఇంజినీరు ఏ.సత్య నారాయణరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్‌టి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలి



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి :డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం అమలు, పనుల పురోగతి, నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రస్తుతం మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.589 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయనీ, వీటిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం ద్వారా అదనంగా మరో రూ.600 కోట్ల వరకు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, ఒక్క రూపాయి కూడా వెనక్కి వెళ్లకుండా అన్ని నిధులను సద్వినియోగం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. రైతులకు ఉపయోగపడే పొలం బాటల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గ్రామీణ రవాణా సౌకర్యాలు మెరుగుపడితే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని, రైతులకు అదనపు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవనాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన 8000 మహిళా గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణ పనుల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలనీ, నిర్ణీత గడువులోపు కనీసం 50 శాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాల పనులను కూడా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులను వినియోగించాలని సూచించారు. జులై 1 నుంచి వీబీజీ రాంజీ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో జూన్ చివరి వరకు ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో వ్యయం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో భారీ అవకతవకలు



**చార్మినార్: వాస్తవ తెలంగాణ** సింగరేణి సంస్థలో భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో సుమారు 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును లేనిది ఉన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తోందని, ఇది పెద్ద కుంభకోణానికి నిదర్శనమని అన్నారు. ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు లెక్కల వ్యవహారంపై కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి లేఖ రాసి సమగ్ర విచారణ కోరనున్నట్టు తెలిపారు. తప్పుడు కేసులకు భయపడేది లేదని, బాల్క సుమన్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టినా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోరాటం ఆపరని స్పష్టం చేశారు. అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌పై చేసిన వ్యాఖ్యలను, అలాగే ఇతర నాయకులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను గుర్తు చేశారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని, కానీ బాల్క సుమన్ విషయంలో మాత్రం కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.కార్మికుల సమస్యలు, ఆవేదనలను ప్రతిబింబించే క్రమంలోనే బాల్క సుమన్ మాట్లాడారని, ఆయనపై కేసులు నమోదు చేయడం అన్యాయమని అన్నారు. సింగరేణి బొగ్గు నిల్వలు, ఉత్పత్తి గణాంకాలపై పూర్తి పారదర్శకతతో విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.




# కోర్టులో కామ్రేడ్!

## పేదల తరపున వాదనలు వినిపించే చాన్స్

- తుపాకీ వీడి.. పెన్ను పట్టిన అన్న.. విద్యార్థిగా మారిన దేవ్ జీ
- లా సెట్‌లో 349వ ర్యాంక్.. సంకల్ప బలానికి చిత్తశుద్ధి తోడైతే
- వయసు అనేది ఒక నెంబర్ మాత్రమే
- అభినందనలతో ముంచెత్తిన ప్రముఖులు

పోలీసులకు లొంగిపోయి జనజీవన ప్రవంతిలోకి వచ్చాక తన ఆకాంక్షను నెరవేర్చుకునే పనిలో పడ్డారు మావోయిస్టు మాజీ దళపతి దేవ్‌జీ. ఇంటర్‌లో తప్పిన పరీక్షను ఇటీవల పూర్తిచేశారు. తర్వాత లా సెట్‌లోనూ 349వ ర్యాంకు తెచ్చుకుని భేష్ అనిపించుకున్నారు. ఇకమీదట పేదల తరపున మరో పోరాటానికి దేవ్‌జీ రెడీ అయ్యారు. కోర్టులో వాదనలు వినిపించేందుకు కామ్రేడ్ సరికొత్త రూపం ఎత్తనున్నారు.

# బాలికపై లైంగిక దాడి కేసులో తండ్రి కొడుకులకు జీవిత ఖైదీ

- పక్కింటి బాలికపై అఘయిత్యానికి ఒడిగట్టిన నిందితులు...
- చరో 10 వేల జరిమానా బాధితురాలికి 5 లక్షలు పరిహారం....
- కర్ణాటక చెందిన నిందితులకు పడిన కఠిన శిక్ష..
- వివరాలను వెల్లడించిన సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఏ ముత్యంరెడ్డి....





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఏడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తండ్రి కొడుకులకు కోర్టు జీవిత ఖైదీ జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఏ. ముత్యంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని గుల్బర్గాకు చెందిన శివకుమార్ (45) అతని కుమారుడు శ్యాముల్ (21 ) కొంపల్లి లో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు. 2023 ఆగస్టు 10న స్థానికంగా ఉండే కూలి దంపతులు పనికి వెళ్తూ తమ ఇద్దరి పిల్లలను ఇంట్లో వదిలి వెళ్లారు. రాత్రి వారు తిరిగి వచ్చేసరికి ఏడేళ్ల కుమార్తె తీవ్ర నొప్పితో ఏడుస్తూ కనిపించింది. పక్కింటి శివకుమార్, శ్యాముల్ తనను వారి గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులకు తెలిపింది. దీనిపై నిందితులను నిలదీయగా వారు అక్కడి నుండి పరారయ్యారు. బాధ్యత తల్లి ఫిర్యాదు మేరకు పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి 2023 ఆగస్టు 12న నిందితుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పోక్సో కోర్టు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ చార్జిషీట్ జడ్జి కే. వెంకటేష్ నిందితులపై నేరం రుజువు కావడంతో ఇద్దరికీ జీవిత ఖైదీ విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతోపాటు ఇద్దరికీ 10,000 జరిమానా విధించారు. బాధిత బాలికకు ఐదు లక్షల పరిహారం అందించాలని కోర్టు ఆదేశించింది. నిందితులకు శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులను ప్రాసిక్యూషన్ బృందాన్ని ఈ సందర్భంగా డిసిపి అభినందించారు.

# జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసిన టీవైజేఎఫ్ నాయకులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావుతెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో టీవైజేఎఫ్ ప్రతినిధి బృందం జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి ప శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ కృష్ణ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ నయమతుల్లా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకాష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఎన్నికలు నిర్వహించి ప్రజాబలంతో ఎదుర్కోవాలి

- శంకర్ పల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించకుండా నామినేటెడ్ విధానాన్ని ప్రవేశపెట్టడం వెనుక ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడిపోతామని భయమే కారణమని శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాబలంతో ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం అధికార పార్టీకి లేకపోవడంతోనే నాయకులు, కార్యకర్తలకు పదవులు కట్ట బెట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ద్వారానే ప్రజా ప్రతినిధులు ఎంపిక కావాల్సి ఉండగా, ప్రభుత్వం నామినేటెడ్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసమే సహకార సంఘాలను తమ ఆధీనంలో ఉంచుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 330 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఎన్నికలు నిర్వహించకుండా పాత పాలకవర్గాలను రద్దు చేసి నామినేటెడ్ చైర్మన్లను నియమించాలన్న ప్రభుత్వ నిర్ణయం విడ్డూరం అన్నారు. సొసైటీల్లో గణనీయమైన నిధులు ఉండటంతో పాటు ఎన్నికలు నిర్వహిస్తే ప్రత్యర్థి వర్గాలు గెలిచే అవకాశముందనే ఆందోళన అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమకు అనుకూల వ్యక్తులను చైర్మన్ పదవులకు నామినేట్ చేసుకునేలా ప్రయత్నాలు సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. మరోవైపు, అసెంబ్లీ మరియు లోక్‌సభ ఎన్నికల అనంతరం పదవులు ఆశించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు అవకాశం కల్పించేందుకు అధిష్టానం నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తీర్పును ఎదుర్కొనేందుకు బదులుగా నామినేషన్ల ద్వారా పదవుల పంపకం జరుగుతోందని, ఇది ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే చర్యగా మారుతోందని అన్నారు. అయితే తర్వాత నిర్వహించబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను కూడా ఇదే విధంగా నామినేటెడ్ ద్వారా నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన వ్యంగ్యంగా వాక్యానించారు. ఎన్నికల ప్రక్రియను పక్కనపెట్టి రాజకీయ సమీకరణాల కోసమే ప్రభుత్వం ఈ విధానాన్ని అవలంబిస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.

# మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం" వీరారెడ్డి నరేందర్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్‌పార్క్‌లో మొక్కలు నాటిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డిజూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్‌పార్క్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి సామాజిక బాధ్యత. భూమిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమే. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, నీటిని ఆదా చేద్దాం, ప్రకృతిని సంరక్షిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని పెంచితే రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వనరుల క్షీణత మానవాళికి ప్రమాదకరంగా మారుతున్నాయని, అందువల్ల ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు."=వసబవెవ్రాశ్రీఘర్అవె – – ఖ్జువ ఔష్వతీ – – ఖ్జువ చీఫ్బతీవ" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. "మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం" అని వీరారెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, ట్రెజరర్ రవి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటితేనే భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచం -- ఏనుగు సుదర్శన్ రెడ్డి





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ పరిధిలోని చందుపట్ల గూడెం లో అధ్యక్షులు కోమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "మాకే నామ్ -- ఏక్ పెడ్" (ఒక పేరు -- ఒక చెట్టు) కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు అంకితమైన సందేశంతో హృదయాన్ని తాకేలా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసి మొక్క నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మాకే నామ్ -- ఏక్ పెడ్" వంటి కార్యక్రమాలు కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదు, ఇది భవిష్యత్ తరాలకు జీవనా ధారాన్ని అందించే మహత్తర ఉద్యమం అని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకుంటేనే పచ్చదనం పెరుగుతుందని, ప్రకృతి సమతుల్యత కాపాడబడుతుందని ఆయన పేర్కొన్నారు.పర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యత అని, అభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని కోల్పోకుండా సమతుల అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, సీనియర్ నాయకులు వీరేశం, బీజేవైఎం నాయకులు అనిల్ గౌడ్, సతీష్, యోగిత్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమం మొత్తం ఆహ్లాదకర వాతావరణంలో, పర్యావరణంపై అవగాహన కలిగించే విధంగా సాగింది.

# అందరి సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది











**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల,సంగారెడ్డిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సహకారంతో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఎన్సిసి విభాగాలు మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. ఈ భూమిపై పర్యావరణంలో సమతుల్యత ఉండాలంటే భూభాగంలో 33 శాతం వృక్ష సంపద ఉండాలని వృక్షాలు ప్రమాదకరమైన విషవాయువులను పిలుచుకొని ఈ భూమిపై జీవించే జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని మానవులకు సంబంధించిన అన్ని రకాల కలపను అందిస్తాయని జీవరాశులు, పశుపక్షాదులు, జంతువులకు నివాసయోగ్యంగా పనిచేస్తాయని, కావున ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒక మొక్కనైన నాటి కాపాడితే భూమిపై పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని పేర్కొన్నారు.పట్టణీకరణ,నగరికరణ పేరుతో మానవుడు వృక్ష సంపదను నాశనము చేస్తున్నాడనిఫలితంగా భూమిపై కాలుష్యము పెరిగి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు కారణం అవుతున్నదని తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి లోని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు రీజినల్ ఆఫీసుకు చెందిన అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ పి.పద్మ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనిగాలి నేల నీటి కాలుష్యాలను తగ్గించి వృక్ష సంపదను ఎల్ పెంపొందించాలని తెలిపినారు. మనందరి సహకారముతో మాత్రమే పర్యావరణములో సమతుల్యతసాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షణ సంరక్షించడానికి కృషి చేయాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి మనమందరము కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ అధికారి అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ పి.పద్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ""ఏక్ పెడ్, మా కె నామ్ ""కార్యక్రమం






**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మరియు నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ పర్యవేక్షణలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా నాగారం డివిజన్ రాంపల్లి భరత్ నగర్ లో ఈరోజు మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారతదేశాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తోందని తెలియజేశారు. ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, సుపరిపాలన, ప్రజల శ్రేయస్సు, దేశ భద్రత మరియు దేశ సమైక్యతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారని, అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడితే ఆ పర్యావరణం మనకు ఎల్లప్పుడూ అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో తమ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా చెట్లు నాటి, ఆ చెట్లను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ కో-కన్వీనర్ మునిగంటి సురేష్, మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోనే శ్రీనివాస్, బుధవరం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యాంసుందర్ శర్మ, బొమ్మిడి బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామారం మహేందర్ గౌడ్ నక్క కిషోర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్ రావు, కీసర మండల డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, రామారం గిరి గౌడ్, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, భరత్‌నగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి మరియు బీజేపీ నాయకులు, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు అక్రిడేషన్ కార్డుల పంపిణి వేగవంతం చేయండి

- టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి
- హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు , స్కూళ్లలో ఫీజు రాయతీ నిర్థిష్ట అమలుకు డిమాండ్ ..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి సమావేశం శుక్రవారం కాప్రా సర్కిల్ కమలానగర్ కమ్యూనిటీ భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్ష్యుడు మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ఎస్ కె సలీమా, గుమ్మడి హరి ప్రసాద్ హాజయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అక్రిడేషన్ల పంపిణి కార్యక్రమం వేగవంతం చేయాలని హెల్త్ కార్డులు, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయతీలకు సంబంధించి ప్రభుత్వ ఉతర్వులు అమలు చేయాలని కోరారు. దీర్ఘకాల ఆకాంక్షగా ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో వందలాది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులు కుటుంబాలకు ఫెడరేషన్ అన్ని విధాల అండగా ఉంటదని జిల్లా కార్యదర్శి బానోత్ రవి నాయక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్ష్యులు గుమ్మడి రోజారాణి, సింగం రాజు, విష్ణు, సత్యనారయణ,ఉస్సేన్, సహదేవ్, దుర్గాప్రసాద్ మెహన్ రెడ్డి, రజనికాంత్, అరుణ్ కుమార్, నరసింహా, తదితరులు ఉన్నారు.

# పర్యావరణం పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటినా స్వర్ణ రాజ్ శివమణి. విఠల్ నాయక్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షుడు కోబారినోరి నాగశషు తో కలిసి ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది.

**ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ –** ప్రజలందరికి పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డి ఎల్ ఆర్ ఎంక్లేవ్ కాలనీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు.

మొక్కలు పర్యావరణ సమతుల్యానికి దోహధపడతాయని, ప్రతీ పౌరుడు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, వినయ్, మనోజ్ కుమార్ , యూబిడి వింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ జి అజయ్ కుమార్, శ్రీచక్ర కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జార్జ్ పెలెక్స్, డా సురేష్ తదితరులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం మోడీ పిలుపు తో"ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమం లో సిద్దిపేట కౌన్సిల్ మెంబర్ బీజేపీ నాయకులు క్రిష్ణ.. భావి తరాలకు పచ్చని పర్యారణం అందించాలి.. క్రిష్ణ



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు "(ఏక్ పెడ్ మా కె నామ్ ")అమ్మ పేరు మీద మొక్క అనే నినాదంతో నేటి నుంచి ఆగస్టు 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటి రాబోవు తరాలకు పచ్చని పర్యారణం అందించాలన్న ఆలోచనాలో భాగస్వామ్యం కావలసిందిగా సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ , బీజేపీ నాయకులు గౌరారం కృష్ణ తెలిపారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సినా బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, చెట్ల పెంపకం తో పర్యావరణ మరియు వాతావరణ పరిస్థితులు సమత్యుల్యంగా ఉండి విరివిగా వర్షాలు కురిసి పంటలు పండుతాయి అని సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ బీజేపీ నాయకులు క్రిష్ణ అన్నారు.

## సత్యనారాయణ కాలనీలో చాయ్ బంక్ ప్రారంభం..

### పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి , సాయి నాథ్ గౌడ్








**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ పరిధిలోని సత్య నారాయణ కాలనీలో నిర్వహించిన చాయ్ బంక ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాయ్ బంకను ప్రారంభించి యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్ , షేక్ గౌస్, విఘ్నేశ్ , రాములు యాదవ్ , భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం...



**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** శుక్రవారం దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ సెన్సస్, ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో సెన్సస్ కార్యక్రమ పురోగతిపై నోడల్ అధికారులు మరియు సూపర్వైజర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సెన్సస్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి సేకరించిన వివరాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు అందించారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగం సమీక్షలో భాగంగా వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా సెల్లార్లను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ





చేయాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న భవనాలు మరియు ఇళ్లను గుర్తించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.శానిటేషన్ విభాగానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ , డిప్యూటీ ఇంజనీర్లు పాపమ్మ , అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్ , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏక్ పెడ్ మా కే నామ్'తో హరిత సంకల్పం - - కుత్బుల్లాపూర్‌లో వృక్షారోపణ కార్యక్రమం

- మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల విజయోత్సవాల్లో భాగంగా హరితహార కార్యక్రమం
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి: నాయకుల పిలుపు
- రుక్మిణి ఎస్టేట్స్ పార్క్‌లో ఘనంగా వృక్షారోపణ కార్యక్రమం
- సమాజం భాగస్వామ్యంతో హరిత వాతావరణం సాధ్యమని నేతల అభిప్రాయం







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ గ్రామం, పాటిగడ్డలోని 286 డివిజన్ పరిధిలో గల రుక్మిణి ఎస్టేట్స్ పార్క్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "ఏక్ పెడ్ మా కే నామ్" (ఒక మొక్క అమ్మ పేరుతో) వృక్షారోపణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వాల సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి హరిత వాతావరణం కోసం సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, నాగరాజ్ గౌడ్, కాలనీ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని వారు అభిప్రాయపడ్డారు.

# దూలపల్లి--అప్పరల్ పార్క్ మార్గంలో వృద్ధ మహిళ మృతదేహం లభ్యం

## ఎండ తీవ్రత, ఆరోగ్య సమస్యలపై అనుమానాలు, స్పష్టత కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడి

**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూలపల్లి నుంచి అప్పరల్ పార్క్ వైపు వెళ్లే మార్గంలో, మల్లారెడ్డి అగ్రికల్చర్ కాలేజీకి ఎదురుగా రోడ్డు పక్కన శుక్రవారం ఒక గుర్తు తెలియని వృద్ధ మహిళ మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు సుమారు 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల మహిళ రోడ్డుకు కుడివైపు అనుమానాస్పద స్థితిలో అచేతనంగా పడిఉండటం గమనించారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు.

**రోడ్డు పక్కన అనుమానాస్పద స్థితిలో మృతదేహం** సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా మృతురాలు గత కొంతకాలంగా దూలపల్లి, పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపినట్టు సమాచారం. పోలీసుల విచారణలో కూడా అదే విషయాన్ని స్థానికులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో ఎటువంటి స్పష్టమైన గాయాల ఆనవాళ్లు కనిపించకపోవడంతో అనుమానాలు మరింత పెరిగాయి.**మృతికి గల కారణాలపై అనుమానాలు -- పోస్టుమార్టం నివేదికపై దృష్టి**

వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలు, తీవ్ర ఎండ ప్రభావం లేదా ఆకలి కారణంగా మృతి జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే నిజమైన కారణం పోస్టుమార్టం నివేదిక వెలువడిన తరువాతే స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు.

**గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభం**

మృతురాలి గుర్తింపు కోసం పేట్ బషీరాబాద్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించారు. సమీప ప్రాంతాల్లో విచారణ చేపట్టడంతో పాటు స్థానికుల నుండి వివరాలు సేకరిస్తున్నారు. మహిళకు సంబంధించిన ఆధారాలు, సమాచారం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.



# సాయి నగర్‌లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ (వర్షపు నీటి కాలువ) నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే పనుల పురోగతిని సమీక్షించి, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రెయిన్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాయి నగర్ ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం కోసం స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిర్వహించాలని సూచించారు. స్థానికులు తమ ప్రాంత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో ప్లాట్ విక్రయం.. కేసు నమోదు నిందితుడిని కోర్ట్ లో హాజరు పరచినా పోలీసులు

## -మరో నిందితుల ఇద్దరి కోసం పోలీసుల గాలింపు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుదారు సాకేత్, మితుల కి చెందిన శ్రీ జి.వి. నరేష్ కుమార్,

ఇచ్చిన పిర్యాదు ప్రకారం, ఆయన తండ్రి స్వర్గీయ గద్దం వెంకటేశం నాగారం గ్రామం, కీసర మండలం పరిధిలోని రాజసుఖ్ నగర్ లేఅవుట్‌లోని భూములకు పూర్తి యజమాని కాగా, నిందితులు A1 ముద్దం ధర్మేష్ యాదవ్, ూ2 ముద్దం సంపత్ యాదవ్ మరియు A3 ఎలగాటి విశ్వనాథ్ కలిసి కుట్రపూర్వకంగా నకిలీ అంగీకార పత్రాలు తయారు చేసి, తప్పుడు ప్లాట్ నెంబర్లు, విస్తీర్ణం మరియు అమ్మకపు వివరాలను చూపించి భూమిపై అక్రమ హక్కులు పొందేందుకు ప్రయత్నించారని, అలాగే ఆ నకిలీ పత్రాలను ప్రభుత్వ రికార్డుల్లో ఉపయోగించి కోర్టు కేసుల్లో కూడా ప్రవేశపెట్టి మోసం చేయాలని ప్రయత్నించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ కేసులో నిందితుడు A2 -- ముద్దం సంపత్ యాదవ్ ను 05.06.2026 తేదీన ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు ఇతర నిందితులతో కలిసి భూమి సంబంధిత నకిలీ పత్రాలు సృష్టించి మోసం చేసినట్లు వెల్లడైంది. దర్యాప్తులో భాగంగా నిందితుడు నకిలీ పత్రాలను ఉపయోగించి అక్రమ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించినట్లు తేలింది. తదుపరి A2 -- ముద్దం సంపత్ యాదవ్ నిందితుడిని చట్టపరమైన ప్రక్రియ ప్రకారం కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో మిగతా నిందితులు A1 ముద్దం ధర్మేష్ యాదవ్ మరియు ూ3 ఎలగాటి విశ్వనాథ్ పరారీలో ఉన్నారు, వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**ప్రజలకు సూచనలు:**

1. భూమి కొనుగోలు లేదా విక్రయ సమయంలో అన్ని పత్రాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మరియు రెవెన్యూ రికార్డులతో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి.
2. అనుమానాస్పదమైన, తక్కువ ధరకు లేదా అత్యవసరంగా అమ్మే భూములపై జాగ్రత్త వహించాలి.
3. ఏవైనా నకిలీ పత్రాలు, మోసపూరిత లావాదేవీలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి.
4. భూమి సంబంధిత వివాదాల్లో మధ్యవర్తుల మాటలపై ఆధారపడకుండా చట్టపరమైన ధృవీకరణ పొందాలి.

ఇలాంటి నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయడం, ఉపయోగించడం మరియు మోసం చేయడం తీవ్రమైన శిక్షార్హమైన నేరమని ప్రజలు గమనించగలరు. అని ఆర్కపల్లి ఆంజనేయులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కీసర పోలీస్ స్టేషన్ తెలిపారు.

# హరితహారంతో పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిజ్ఞ.. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పిలుపు
- నీటి సంరక్షణ, ప్లాస్టిక్ రహిత జీవనంపై అవగాహన కల్పించిన కార్యక్రమం
- కోల రవీందర్ ముదిరాజ్ ఇంటి ఆవరణలో హరితహారం -- ప్రత్యేక ఆకర్షణ



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఇంటి ఆవరణలో హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన మనుమరాలు జైని ఈశాన్వని ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పూల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గిస్తామని, నీటిని పొదుపుగా వాడతామని, ప్లాస్టిక్ ఇస్తరాకుల వినియోగాన్ని మానుకుంటామని వారు పేర్కొన్నారు. వాటి స్థానంలో మోదుగ ఆకులు, అరటి ఆకులు, స్టీల్ ప్లేట్లు, చేతి సంచులు వినియోగిస్తామని స్పష్టం చేశారు. అలాగే తమ ఇళ్లలో పెద్దలు, తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించి, పరిశుభ్రమైన జీవనశైలిని ప్రోత్సహిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణగా కోల రవీందర్ ముదిరాజ్ ఇంటి ఆవరణలో నిర్వహించిన హరితహారం నిలిచింది. ఆయన పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఇంటా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణు, భప్పు, బాలు, డ్రైవర్ శివ, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు. వారు విద్యార్థుల పర్యావరణ స్ఫూర్తిని అభినందించారు.



# మాణిక్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో సెన్సస్ సమీక్షా సమావేశం

## హౌస్ లిస్టింగ్ పనుల్లో వేగం పెంచాలని అధికారుల ఆదేశం

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు ...** : జీడిమెట్ల సర్కిల్--55, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని మాణిక్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం సెన్సస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సెన్సస్ చార్జ్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు, నోడల్ అధికారులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిని సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులు వేగవంతం చేయాలని, ప్రతి ఇంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా నమోదు కావాలని డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీల్డ్ స్థాయిలో సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, తమ పరిధిలోని ప్రతి ఇంటి నమోదు 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే సర్వే సమయంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మార్గదర్శకాలు అందించారు. ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి సెన్సస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సమావేశంలో సూచించారు. నిర్దేశించిన గడువులోగా సర్వే పనులు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.





# అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో ఆందోళన

# పట్టించుకోని కీసర టౌన్ ప్లానింగ్ యంత్రాంగం..








**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో చిర్యాల, అహమ్మద్ గూడలో అనుమ-తులకు మించి కట్టడాలు- అధికా-రుల నిర్లక్ష్యంపై విమర్శలు కీసర సర్కిల్ సర్కిల్ పరిధిలోని చిర్యాల,అహమ్మద?రీడ ప్రాంతాల్లో అనుమ తులకు మించి అదనపు అంతస్తులు, నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా. రు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారు లు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, అనేక భవనాలు మంజూరైన అనుమతుల కు విరుద్ధంగా అదనపు అంతస్తుల-తో నిర్మించబడుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోవడంతో పాటు పట్టణ ప్రణాళికా నిబంధనలు కూడా దెబ్బతింటున్నా యని వారు పేర్కొంటున్నారు. కొన్ని నిర్మాణాలు పూర్తై వినియోగంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అభిప్రాయపడుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫి**ర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని స్థానికులు ఆరోపి-స్తున్నారు. ఫిర్యాదులపై విచారణ, క్షేత్రస్థాయి తనిఖీలు, నోటీసుల జారీ వంటి చర్యలు చేపట్టాల్సిన అధికా-రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.రోజురోజుకూ చీమలపుట్టల్లా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యం-లో, సంబంధిత భవనాలపై సమగ్ర విచారణ నిర్వహించి అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అం-తస్తులు, కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తు-న్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించి, అక్రమాలకు సహక రించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పట్టణాభివృద్ధి ప్రణాళికలు దెబ్బతిన కుండా ఉ ండాలంటే అక్రమ నిర్మాణా. లపై తక్షణమే ఉ క్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రా యవడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉ న్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా, లేక ప్రజల ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమవుతాయా అనే ప్రశ్న.. లు స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఎంఎంసి ఏర్పాటు చరిత్ర.. ఉప్పల్ లో భవన నిర్మాణం చారిత్రాత్మకం..!

## భగాయత్ లో కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం ఎం సి) ఏర్పాటు అనేది చరిత్రలో నిలిచిపోతుందని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్ లో మూసీ నది ఒడ్డున ఎం ఎం సి కార్యాలయం నిర్మాణం అనేది చారిత్రాత్మకమన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భగాయత్ లోని ఎం ఎం సి కార్యాలయ నిర్మాణ స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టారు.ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎం ఎం సి కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ , రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్ల నర్సింహ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ,తదితరులు భగాయత్ లోని ఎం ఎం సి కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు.అందులో భాగంగా జీహెచ్ఎంసీని పరిపాలనా వికేంద్రీకరణ కోసం మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని.. ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దీంతో పాటు ఉప్పల్ లో మూసీ నది ఒడ్డున ఎం ఎం సి కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించడం ఈ ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లుగా చెప్పారు.ఇలాంటి సమయంలో అదే మూసీ ఒడ్డున ఎం ఎం సి కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ ,ఎల్.బి నగర్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

